జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 18 | అక్టోబర్ | 2024 ◆ పేజీలు : 7



## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కొత్తగూడెం, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి:**

గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి

మిగతా 2 లో...

# విధులంటే... నిర్లక్ష్యమేలా!

-మొక్కుబడిగా విధులు నిర్వహిస్తున్న ఓ కాంట్రాక్టు ఉద్యోగి?

-అసలు విధుల పట్ల పట్టింపేది!-వైద్య పరీక్షలు చేయకుండా నిర్లక్ష్యమా?

-రోగులపై అగ్రహాధోరణి!

-ఉన్నతాధికారి సహకారం ఉందనే ధైర్యమా?

-సమయానికంటే ముందుగానే వెళ్తున్న వైనం!

-రోగుల పట్ల అమర్యాద ఎందుకో!

-తాను వచ్చినప్పుడే పరీక్షల రిపోర్ట్ వస్తుంది?

-12 తరువాత ఇక దేవుడే దిక్కు?

-రిపోర్ట్ ల కోసం నరకయాతనే!

-సెలవు వచ్చిందా ఇక అంతే సంగతులు!

-సి అండ్ యండి గారూ జర స్పందించరూ!

**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:**

పెట్టే వాడు మనవాడైతే ఎక్కడ కూర్చున్న కడుపు నిండా వడ్డీస్తాడనే నానుడి మాట సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ఓ ల్యాబ్ టెక్నీషియన్ విషయంలో నిజమనేది వాస్తవం. తన ఇస్తానుసారంగా విధులు వస్తాం... మాకు సమయపాలన లేదు.. ఇష్టమొచ్చినప్పుడు వస్తాం.. లేదంటే వెళ్తాము.. అనే ధోరణిలో వ్యవహారించడం పలు వివాదాలకు ఆజ్యం పోస్తుంది. దింతో సింగరేణి వైద్యశాలలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న ఓ కాంట్రాక్టు ఉద్యోగి విధుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు లేకపోలేదు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విధుల్లో ఉండి మరల సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు విధులు నిర్వహించాల్సిన ఆ కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ ఏదో మొక్కుబడిగా వచ్చామా .. వెళ్ళామా అన్న చందంగా మధ్యాహ్నం 12 గంటలకే ఇంటిదారి పడుతున్నట్లు విమర్శలు వెలువెత్తుతున్నాయి. అసలు ఆ కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ కు విధుల పట్ల పట్టింపు ఉందా అనే ప్రశ్నలు సైతం ఉత్పన్నమవుతున్నాయి. వైద్యశాలకు పలు ఆరోగ్య సమస్యలతో వచ్చే కార్మికులు, మాజీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు

మిగతా 2 లో...



## ఎల్ఆర్ఎస్ పరిశీలనా వేగవంతం చేయాలి

పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలి

రోజుకు పది ఫైల్స్ చొప్పున పరిశీలించాలి

క్షేత్రస్థాయిలో వెళ్లి భూమి వివరాలను తెలుసుకోవాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం, అక్టోబర్ 17, పూజాజ్యోతి:**

జిల్లాలోని గ్రామపంచాయతీ స్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు

మిగతా 2 లో...

## ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం - ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం, అక్టోబర్17, ప్రజా జ్యోతి:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 న సంస్మరణ కార్యమాలు నిర్వహించబడుతాయని,ఈ పోటీలకు విద్యార్థులతో పాటు,యువ ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగా పాల్గొనాలని అన్నారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవలి కాలంలో తీసిన (3) ఫోటోలు, తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్

మిగతా 2 లో...



## కొమరం భీం ఆశయసాధనకు కృషిచేయాలి

### ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:**

గిరిజనుల ఆరాధ్యదైవం కొమరం భీం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజనుల ముద్దుబిడ్డ కొమరం భీం 84వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పీవో పూలమాల వేసి నివాళులర్పించారు. గిరిజనులకు చెందాల్సిన హక్కుల సాధన కోసం జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం ప్రభుత్వంతో పోరాడి అసువులు బాసిన పోరాట విప్లవయోదుడు కొమరం భీం అని కొనియాడారు. నిజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి అడవిబిడ్డల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు కొమరం భీం అని ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని, గిరిజన హక్కుల కోసం పోరాడిన కొమరం భీంను స్ఫూర్తిగా తీసుకుని ఐటీడీఏ కార్యాలయానికి

మిగతా 2 లో...

# విద్యుత్ శాఖ ఏడిఈ గా వెంకటరత్నం

## సిబ్బంది కొరత కొంతమేర తీరినట్టేనా..?

## బదిలీలలో నూతనంగా విధుల్లో చేరనున్న సిబ్బంది

**అశ్వారావు పేట, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:**



విద్యుత్ సిబ్బందికి నిర్వహించిన బదిలీలలో అశ్వారావుపేటకు కొంతమేర సిబ్బంది కొరత తీరినట్లే కనపడుతోంది. విద్యుత్ శాఖలో ఇటీవల నిర్వహించిన బదిలీలలో కొత్తగూడెం సెక్షన్ ఆఫీసులో టెక్నికల్ ఏడీఈ గా విధులు నిర్వహిస్తున్న వెంకటరత్నం అశ్వారావుపేట ఏడిగా బాధ్యతలు చేపట్టారు. ఇల్లందు రూరల్ ఏఈ రవి అశ్వారావుపేట ఏఈగా విధుల్లో చేరగా దమ్మపేట లైన్ ఇన్స్పెక్టర్ తాటి ప్రసాద్ వినాయకపురం లైన్ ఇన్స్పెక్టర్ గా, నాగుపల్లి లైన్ ఇన్స్పెక్టర్ చక్రధర రావు అశ్వారావుపేట లైన్ ఇన్స్పెక్టర్ గా, దమ్మపేట పట్టణ లైన్మెన్ రామ్ కుమార్ అశ్వారావుపేట పట్టణ లైన్మెన్ గా విధుల్లో చేరారు. విద్యుత్ శాఖలో జరిగిన ఈ బదిలీలతో మండలంలో విద్యుత్ పంపిణీలో తలెత్తే సమస్యలు త్వరగా పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తారని ఆశిస్తున్నారు.

# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు....

**ములకలపల్లి, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:**



వ్యక్తి అదృశ్యం ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో గురువారం కేసు నమోదు అయ్యింది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన కందిమళ్ళ జగదీష్ లారీ క్లినర్ గా పనిస్తున్నాడు. రెండు నెలల క్రితం లా రీ క్లినర్ గా పనికి వెళ్లిన జగదీష్ ఇంటికి తిరిగి రాలేదని, పనికి తీసుకు వెళ్లిన వారు సరైన సమాధానం చెప్పలేదని, రెండు నెలల పాటు చుట్టుపక్కల వెతికిన ఆజూకి లభించకపోవడంతో జగదీష్ భార్య రాజేశ్వరి పిర్యాదు మేరకు ఎస్సై కిన్నెర రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ట్రాలీ ఆటో పల్టీ 12 మందికి గాయాలు

## ఒకరి పరిస్థితి ఆందోళన కరం



**ములకలపల్లి, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:**



టాటా ఏస్ ట్రాలీ ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టగా సుమారు 12 మందికి గాయాలవ్వగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మండలంలోని నల్లముడి, గండిప్రోలు గ్రామాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు, అదే గ్రామాలకు చెందిన సుమారు 35 మంది మహిళలను టాటా ఎస్ ట్రాలీ వాహనంలో కొత్తగూడెంలో జరిగే సమావేశానికి తరలిస్తున్న క్రమంలో కొమ్ముగూడెం గ్రామంలో అదుపు తప్పి బోల్తా పడినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో 10 మందికి స్వల్ప గాయాలవ్వగా స్థానికంగా ప్రధమ చికిత్స తీసుకోగా, 12 మందికి తీవ్ర గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం 108 వాహనంలో మంగపేట పి హెచ్ సి అక్కడనుంచి పాల్వంచ సి హెచ్ సి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మరో పది మందికి స్వల్ప గాయాలవ్వగా వారు స్థానికంగా ప్రధమ చికిత్స తీసుకున్నట్లు సమాచారం. సమావేశానికి తీసుకువెళ్లేందుకు నిర్వాహకులు ట్రాలీ ఆటోలో పరిమితికి మించి జనాలను ఏక్కించడం తోనే ప్రమాదం జరిగిందని ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు.

# విధులంటే నిర్లక్ష్యమేలా!

(మొదటి పేజీ తరువాయి...)




నిర్వహించడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు పలువురు బహిరంగంగా పేర్కొంటున్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేయాల్సిన ఓ కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని పలువురు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నారు. పైగా వివిధ రకాల పరీక్షల కోసం ల్యాబ్ కు వెళ్ళిన క్రమంలో వారిపై ఆగ్రహ ధోరణితో మాట్లాడుతున్నట్లు, ఇది ఏమిటని ప్రశ్నించిన వారినే బెదిరింపులకు సైతం పాల్పడుదుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎదో పరోక్షంగా ఓ ఉన్నత స్థాయి అధికారి ఎవరో ఆ ల్యాబ్ టెక్నీషియన్ సహకారం ఉందనే ఆపవాదు ఉంది. పైగా తాను వైద్యశాలకు వచ్చినప్పుడే వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని, ఆ తర్వాతనే సదరు పరీక్షల రిపోర్ట్ వస్తుందని హుకుం జారీ చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. ఒకవేళ ఆ ల్యాబ్ టెక్నీషియన్ మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇంటికి వెళ్ళాక మరుసటి రోజు సెలవు వచ్చిందంటే ఇక వారు వచ్చేంత వరకు ఆగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలా కాంట్రాక్టు ఉద్యోగి ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్న కనీసం ఆ వృత్తికి న్యాయం చేయాల్సిన కనీస బాధ్యత లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇలా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆ కాంట్రాక్టు ల్యాబ్ టెక్నీషియన్ పై సింగరేణి సి అండ్ యండి గారూ జర దృష్టి సారించి మరల ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమయానికి విధులకు వచ్చి, వెళ్లేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ఎల్ఆర్ఎస్ పరిశీలనా వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

అనుగుణంగా తమ పరిధిలోకి వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను రోజుకు కనీసం 10 దరఖాస్తులు పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వ భూమి,కోర్టు కేసులు, ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉందా? అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లాలోని అందరూ తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి...)

తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 x 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వోకు అందజేయాలన్నారు.

**సంబంధిత అంశాలు..**

- మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు
- అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన
- ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ
- ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలు
- సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్
- మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు

ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు ఈ అంశాలతో కూడిన ఫోటో, షార్ట్ ఫిలిం పంపాలని తెలిపారు. అక్టోబర్ 2023 నుండి అక్టోబర్ 2024 వరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి ఉంటుందని తెలిపారు.ఈ నెల 20 వ తారీఖు లోపు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పిఆర్వో సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని మరిన్ని వివరాల కోసం 8712682121 నెంబర్ ద్వారా పీఆర్ఓను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు,ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణం రచించి ప్రపంచానికి తెలియజేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అంటూ గుర్తు చేశారు. ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందన్నారు. ఇతిహాసాల్లోనే మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం అని అన్నారు. అలాంటి రామాయణాన్ని రచించినది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయినా వాల్మీకి అని కొనియాడారు. ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా కవులుగా మారారన్నారు. ఇతిహాసాల్లోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా తెలియచెప్పే బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఇలాంటి గొప్ప వారి చరిత్ర గురించి తెలుసుకోవడం నేటి తరాలకు చాలా అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిరా, కలెక్టరేట్ పరిపాలన అధికారి రమాదేవి, బీసీ సంఘ నాయకులు మురికి వెంకన్న, భోగా నందకిషోర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొమరం భీం ఆశయసాధనకు కృషిచేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

వచ్చే గిరిజనులకు సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించి మంచిపేరు తెచ్చుకోవాలని అధికారులకు సూచించారు.

**వాల్మీకి జయంతి వేడుకల్లో..**

ఐటీడీఏ సమావేశ మందిరంలో మహాకవి వాల్మీకి జయంతి వేడుకలను ఐటీడీఏ పీవో రాహుల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భద్రాద్రి రాముడు నడయాడిన ప్రదేశంలో పనిచేస్తున్న మనం ఆయన చరిత్రను రామాయణంగా మలిచిన వాల్మీకి జయంతిని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పక్షి శ్లోకం చూసి జాలువారిన శ్లోకంతో మహాకవిగా రూపుదాల్చి అద్భుతమైన రామాయణ మహాకావ్యాన్ని లిఖించి అందరిగుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, డీడీ మణెమ్మ, ఏవో రాంబాబు, ఉద్యానవన అధికారి ఉదయకుమార్, అగ్రికల్చర్ ఏడీ భాస్కర్, ఆర్సీవో గురుకులం నాగార్జునరావు, ఎస్ఎసీ రవీంద్రనాథ్, డీటీఆర్వో ఎఫ్ఆర్ లక్ష్మినారాయణ, పీపీజీటీ అధికారి మణిధర్, ఏసీఎంవో రమణయ్య, జీసీడీవో అలివేలు మంగతాయారు, డీఎస్వో ప్రభాకర్రావు, జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి పీవో ఆర్థికసాయం

భద్రాచలం, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి: సత్తుపల్లిలోని గుడిపాడుకు చెందిన రాజనిశివభార్గవి.నీట్ పరీక్షల్లో ఆలిండియా 282756 తెలంగాణ స్టేట్లో 7146, ఎస్టీ కోటాలో 567 ర్యాంకు సాధించి రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని పట్నం మహేందర్రెడ్డి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించింది. నిరుపేదకుటుంబానికిచెందినశివభార్గవిని ఐటీడీఏ కార్యాలయంలోని తన




చాంబర్లో ప్రత్యేకంగా అభినందించి గురువారం ప్రోత్సాహక నగదుగా రూ.50వేల చెక్కును అందజేశారు. భార్గవి తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ ఆమెను ఈ స్థాయికి తీసుకువచ్చినందుకు, చదువులో తన ప్రతిభను కనబర్చిన భార్గవిని పీవో ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మినీ టీచర్ల నుండి మెయిన్ టీచర్ గా పదోన్నతి పొందిన వారికి పూర్తి జీతం చెల్లించాలి-సిఐటియు డిమాండ్

భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి: మినీ టీచర్ నుండి మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా ప్రాజెక్ట్ సిఐటియు నాయకులు లలిత, సావిత్రి మాట్లాడుతూ మినీ టీచర్ల నుంచి మెయిన్ టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చినప్పటికీ ఒక నెల పూర్తి జీతం ఒక నెల సగం జీవితం చెల్లిస్తూ వర్కర్లను తీవ్ర మనోవేదనకు ప్రభుత్వం గురి చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదు నెలలుగా సగం జీవితం చెల్లిస్తూ ప్రభుత్వం ప్రమోషన్ పొందిన టీచర్లను మోసగిస్తుందని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న హక్కుల్ని సైతం ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకుండా అంగన్వాడీ టీచర్లు హెల్పర్లను ప్రభుత్వం ఇబ్బందులపాలుజేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రమోషన్ పొందిన వారందరికీ ప్రతి నెల పూర్తి జీతం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉంచిన సగం జీతాన్ని కూడా వెంటనే చెల్లించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. సమస్యను పరిష్కారం చేయాలని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన కురిసినట్టే ఉందని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ నవ్యశ్రీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భక్త శబరికి స్మృత్యంజలి...

## -అపర భక్తురాలికి ఫల, పుష్పాదులతో ప్రత్యేక పూజలు





భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి: భద్రాచల రామయ్యకు ఆసర భక్తురాలైన మురికి ఘనంగా స్మృత్యంజలి ఘటించారు. పరమభక్తితో రామయ్యకు ఎంగిలి పండ్లను సమర్పించి ఆయనను మెప్పించిన కురికి గిరిజనుల సమక్షంలో భద్రగిరిక్షేత్రంలో శనివారం వైభవంగా ఉత్సవం నిర్వహించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రతి ఏడాది ఆశ్వయుజ పౌర్ణమి నాడు మరి స్మృతి యాత్ర నిర్వహించడం ఆనవాయితీ 2018లో ప్రారంభమైన ఈ ఉత్సవాన్ని అదే రీతిలో కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది గిరిజనుల మధ్య ఈ ఉత్సవం నిర్వహించాలని ప్రస్తుత ఈవో రమాదేవి అశ్వారావుపేట మండలం వినాయకపురంలో కోలాట, కొమ్ము నృత్యాలు, గిరిజన సాంప్రదాయంతో వైభవంగా కురి స్మృతియాత్రను వైభవంగా నిర్వహించారు. అయితే రామాలయంలో గిరిజనుల కోసం ముందస్తుగానే వసతి సదుపాయాలు కల్పించగా గిరిజనులు సాంప్రదాయబద్దంగా స్వామివారికి పండ్లు, పూలను తీసుకువచ్చి అర్చకులు వేదమంత్రాల నడుమ వాటిని సమర్పించారు. అనంతరం వష్టాదిగువ ఉన్న తూము నర్సింహదాసు, భర్తరామదాసు విగ్రహాలకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. మరి మాత విగ్రహానికి కూడా పూలు, పండ్లు, వస్త్రాలను సమర్పించారు. అనంతరం బేడా మండపంలో కొలువై ఉన్న స్వామివారి ఉత్సవవిగ్రహాలకు, శబరి విగ్రహాలకు గిరిజనులు పలురకాల పూలు, పండ్లు సమర్పించగా అర్చకులు స్వామివారి నిత్యకల్యాణాన్ని వైభవోపేతంగా జరిపించారు. గిరిజన పెద్దలను ఆలయ అర్చకులు ఈ సందర్భంగా సత్కరించారు. తొలుత శబరి స్మృతియాత్రలో భాగంగా రామాలయ మాడవీధుల్లో ఉత్సవమూర్తులను ఘనంగా ఊరేగించారు. ఈ యాత్రను భక్తులు తిలకించి పరవశించిపోయారు శబరి స్మృతియాత్రలో భాగంగా కూనవరం, వీఆర్పురం మధ్య మరి నదికి అర్చకులు పూజలు నిర్వహించి అక్కడే ఉన్న మంచి విగ్రహానికి నదీజలంతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, గిరిజన పెద్దలు, గిరిజనులు పాల్గొన్నారు.

# గాయపడిన తెలంగాణ ఉద్యమకారుడికి పరామర్శ

చంద్రుగొండ, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి: ఇటీవల ప్రమాదవశాత్తు కాలుకు గాయమై విశ్రాంతి తీసుకుంటున్న తెలంగాణ ఉద్యమకారుడు ఆర్టీసీ డ్రైవర్ జాకిర్ హుస్సేన్ ను తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు పరామర్శించారు. ఆయన యోగక్షేమము లు కనుగొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జేఏసీ నాయకులు గాదె లింగయ్య, రామిశెట్టి సైదయ్య, ఎస్కే జాఫర్, గుగులోత్ రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.



# ట్రైకార్ పథకం కింద నిరుద్యోగ యువకులకు వాహనాలు పంపిణీ



భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి: ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ట్రైకార్ గ్రామీణ రవాణా పథకం కింద అర్హులైన నిరుద్యోగ గిరిజన యువకులకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం వాహనాలను పంపిణీ చేశారు. చర్ల మండలానికి చెందిన చుంచుపల్లి అశోక్, చిక్కాల సంతోష్కుమార్లకు, ములకలపల్లి మండలానికి చెందిన నరేష్లకు ఈ వాహనాలను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకుని జీవనోపాధి పెంపొందించుకోవాలన్నారు. వాహనాలు పొందిన లబ్ధిదారులు ఖాళీగా ఉంచకుండా మీ గ్రామాల్లో సీజన్లను బట్టి వడ్లు, పత్తి, పాల వ్యాపారాలకు వాడుతూ ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్రాజ్, ఇన్చార్జ్ ఎస్వో భాస్కర్, డీఎస్ఈవో ప్రభాకరావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ అభ్యర్థులకు దరఖాస్తుల ఆహ్వానం-ఐటీడీఏ పీవో రాహుల్



భద్రాచలం, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి: 2024–25 విద్యాసంవత్సరానికిగాను ఖమ్మం రీజియన్ లో గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయడానికి గెస్ట్ ఫ్యాకల్టీ(బోధన సిబ్బంది) కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ గురువారం తెలిపారు. పీజీలో 55శాతం ఎస్టీ/ఎస్ఈటీ/పీహెచ్డీ ఏదైనా అర్హత కలిగి ఉండాలని, ఆ అర్హతలున్న అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఖమ్మం రీజియన్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలుగు–2, ఇంగ్లీష్–1, కెమిస్ట్రీ–1, జువాలజీ–2(01పీటీ), కంప్యూటర్ సైన్స్–2(1పీటీ), కామర్స్–3, ఎకనామిక్స్–1, హిస్టరీ–1 మొత్తం 13 ఖాళీలు ఉన్నట్లు తెలిపారు. 18వ తేదీ నుంచి 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం, భద్రాచలంలో కార్యాలయ పనివేళల్లో మాత్రమే దరఖాస్తులను సమర్పించాలని, దరఖాస్తు ఫారం ఖరీదు రూ.100, అభ్యర్థులు సాధించిన అర్హత మార్కులు, డెమో ఆధారంగా ఎంపిక జరుగుతుందని పీవో తెలిపారు. పూర్తి వివరాలకు 9949723291 ని సంప్రదించాలని పీవో కోరారు.

# ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు



జూలూరుపాడు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి: జూలూరుపాడు మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ 23వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. బాబాకు అర్చకులు పంచామృతాలు అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో మండలంలోని పలు గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని అధ్యక్షుడు లేళ్ల వెంకటరెడ్డి ప్రారంభించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు చీమకుర్తి కేశవరావు, పెండ్యాల విజయభాస్కర్, గుత్తా రమేష్ తోపాటుగా బాబా సేవకులు మహంకాళి గోపాలకృష్ణ, యాగంటి గణేష్, వెంకటేష్, వెంకటప్పయ్య, బాజా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జుంకీలాల్





**జూలూరుపాడు, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి :** జూలూరుపాడు మండల విద్యాశాఖ అధికారిగా బాణోత్ జుంకీలాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులు సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు.విధుల్లో చేరిన మండల విద్యాశాఖ అధికారిని కార్యాలయ సిబ్బందితోపాటుగా పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది నిరోషా, శ్రావణి, సీఆర్పీలు రమ, పద్మ, నరసింహారావు ఐఆర్పీలు సాంబశివరావు, శ్రీనులతోపాటుగా ఉపాధ్యాయ సంఘంల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కొత్తగూడెం, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి :** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని గ్రంథ పాలకురాలు జి. మణి మృదుల అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అధ్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీని అనీ, ప్రతి ఒక్కరూ అతనిని స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. మహా పురుషులవుతారు.. అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.


## నొప్పులను చూసి చలించి పంపిణీ చేస్తున్నాం

### నేడు ఆయుర్వేద మందుల పంపిణీ



**గుండాల, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి.** ఇటీవల కాలంలో జ్వరాలు వచ్చి తగ్గిన అనంతరం నొప్పులతో బాధపడుతూ ఇబ్బందులు పడుతున్న ప్రజలను చూసి చలించి యునాని ఆయుర్వేద మందులను పంపిణీ చేస్తున్నట్లు గ్రీన్ ఫీల్డ్. వాసవి క్లబ్ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో 800 మంది అప్పులతో బాధపడుతున్న వారికి ఉచితంగా యునాని కంపెనీ ఆయుర్వేద మందులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన చేరుకున్నారు నొప్పులతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ యొక్క పినాని మందులు వేసుకొని ఉపశమనం పొందాలన్నారు నాలుగు రోజుల కోర్సుతో నొప్పుల నుండి ఉపశమనం పొందుతున్నట్లు చాలామంది ద్వారా తెలుసుకొని మండల ప్రజలకు ఉచితంగా ఈ మందులను పంపిణీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి-ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి :** ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వశక్తితో నిరుద్యోగ గిరిజన యువత కుటీర పరిశ్రమలతో ఆర్థికంగా ఎదగాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ కార్యాలయంలోని తన చాంబర్లో టేకులపల్లి మండలంలోని నిరుద్యోగ గిరిజన యువతులకు రూ.9.90లక్షల సబ్సిడీ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి రూ.16లక్షల అంచనాతో సఖి శానిటరీ నాప్కిన్ యూనిట్ నెలకొల్పుకుని తయారుచేసిన నాప్కిన్లను మహిళా గ్రూపుల ద్వారా అమ్మకాలు జరిపి లబ్దిపొందుతున్నారని అభినందించారు. ఈ యూనిట్ ఏర్పాటుకు రూ.16లక్షలు ఖర్చవుతుండగా రూ.9.90లక్షలు సబ్సిడీ, రూ.65వేలు బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణం రూ.4.95 లక్షలు అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నిరుద్యోగ గిరిజన యువతులు చిన్నతరహా పరిశ్రమలు స్థాపించి ఆర్థికంగా ఎదగాలన్నదే ఐటీడీఏ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్రాజు, జేడీఎం హరికృష్ణ, బానావత్ పుల్లమ్మ, మాలోత్ కరుణ, గౌస్య, చిట్టెమ్మ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులంతా మరో కొమరం భీమ్ కావాలి



**గుండాల, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి.** గిరిజనులంతా మరో కొమరం భీమ్ అయినప్పుడే గిరిజనుల తలరాతలు మారుతాయని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ ముఖ్య సత్యం అన్నారు గురువారం మండల కేంద్రంలో కొమరం భీమ్ 84వ వర్ధంతి సందర్భంగా వజ ఎర్రయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు నైజాం ఎదిరించి పోరాడిన వ్యక్తి కొమరం భీముని గిరిజనుల అభివృద్ధికై ఎన్నో ఉదుదుడుకులు ఎంతో త్యాగం చేసి ఎన్నో పోరాటాలు నిర్వహించిన కొమరం భీం ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు పోరాడాలన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులను అడవి నుండి దూరం చేయడం కుట్ర పండుతున్నారని ఈ కుట్ర నుండి గిరిజనులు మేలుకొని గిరిజనులంతా మరో కొమరం భీమ్లా పోరాడాలన్నారు పాలకులకు గిరిజనుల పట్ల చిన్నచూపు ఉందని ఎన్ని ప్రభుత్వాలు మారిన గిరిజనుల తలరాతలు మారడం లేదని పల్లెలు పల్లెలుగా అభివృద్ధికి దూరంగా ఉంటున్నాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈసం పాపారావు ప్రజాపన్న నాయకులు శంకరన్న తెల్లం రాజు కృష్ణ న్యూ డెమోక్రసీ నాయకులు కోరం సీతారాములు ఈసం కృష్ణ తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఓనమ్ శ్రీనివాస్ కన్నయ్య మండల అధ్యక్ష కార్యదర్శులు నరసింహారావు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

- ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు.. కాంగ్రెస్ పార్టీ సొంతం కాదు
- ప్రజలందరినీ కలుపుకొని పోవాలి
- అవి కాంగ్రెస్ కమిటీ లా గృహలక్ష్మి కమిటీ లా ప్రజలకు తెలపాలి
- పిఓడబ్ల్యు మహిళా సంఘం



**పాల్వంచ, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే లక్ష్యంగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి ఇప్పుడు నియోజకవర్గాలలో కాంగ్రెస్ వారిని కమిటీలు వేసుకోవడం ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తుందని, కాంగ్రెస్ నాయకత్వమే కాకుండా అన్ని పార్టీల నాయకులు, ప్రజలు కూడా ఆ కమిటీలో ఉండే విధంగా చూడాలని ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సోమా వినోద అన్నారు. పాల్వంచ మండలం రెడ్డిగూడెంలో జరిగిన ముఖ్య సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగిస్తూ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధికార పార్టీ వారి నాయకులతోనే కమిటీలు వేయడం ఇతర పార్టీలను విస్మరించడం మంచిది కాదని, అది కాంగ్రెస్ పార్టీ కమిటీ గా మార్చుకోవడాన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. అన్ని పార్టీలను కలుపుకొని పోతానని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి నేడు వారి పార్టీకి పట్టం కట్టడం మంచిది కాదని వారన్నారు. గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రజలందరికీ ఇవ్వకపోవడం వలన బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకొచ్చారని ఆ విశ్వాసం మర్చిపోయి కాంగ్రెస్ కూడా నేడు కాంగ్రెస్ నాయకులకు కమిటీలు వేసుకొని ప్రజలని భయభ్రాంతులకు గురి చేస్తూ ఉన్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, గ్రామపంచాయతీకి ఐదు ఇస్తాం పది ఇస్తామని ఆంక్షలు విధిస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. దశాబ్ద కాలంగా ఇండ్లు లేక ఇరుకుగా నివసిస్తూ ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని, ఎంతో విశ్వాసంతో నేడు ప్రజలు ఉంటే ఆ ప్రజల విశ్వాసంపై నీళ్లు చల్లే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. తక్షణమే ఇందిరమ్మ ఇల్లు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని, ఎలాంటి తారతమ్యమైన బేధాలు చూడొద్దని తెలిపారు. ఈ సమావేశంలో ప్రమిల, మల్లమ్మ, రజిత, ఎల్లమ్మ, ఉప్పమ్మ, అశోక్ రెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి కుర్చీలు, ఫ్యాన్లు వితరణ



**భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి :** భద్రాచలం శాఖ గ్రంథాలయానికి జీవన్ ఆసుపత్రి చల్లగుళ్ల నాగేశ్వరరావు సహకారంతో రెండు సీలింగ్ ఫ్యాన్లు, రెండు స్టడీ చైర్స్ (కుర్చీలు )ను జిల్లా ఔషధ తనిఖీ అధికారి సంపత్ కుమార్ చేతులమీదుగా గురువారం లైబ్రేరియన్ జానికి వితరణగా అందజేశారు. గ్రంథాలయంలో ఫ్యాన్లు, కుర్చీలు లేకపోవడంతో పాఠకులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని లైబ్రేరియన్ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ జిల్లా కార్యదర్శి పరిమి సోమశేఖర్ తెలియచేయడంతో జీవన్ ఆసుపత్రి చల్లగుళ్ల నాగేశ్వరరావు సహకారంతో వీటిని ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపాక కేశవ్, పట్టణ కెమిస్ట్లు పాల్గొన్నారు.

# నూతన జెకె ఓసికి 151.85 హెక్టర్ల అటవీ భూమి

**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** నూతన జెకె బొగ్గు గని ఏర్పాటుకు 151.85 హెక్టర్ల అటవీ భూమి వాడకానికి సూత్రప్రాయంగా కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని ఏరియా జియం జాన్ ఆనంద్ తెలిపారు. గురువారం స్థానిక వైసిఓఏ క్లబ్ లో నూతన జెకె ఓసీ పనులపై అధికారులతో సమీక్షసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె 5 ఓసి, 21 ఇంక్లైన్ కలుపుతూ నూతన ఓసికి సూత్రప్రాయంగా అనుమతులు రావడం సంతోషకరమన్నారు.





నూతన ప్రాజెక్ట్ పనులు ఎటువంటి ఆలస్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని సంభందిత అధికారులకు సూచించారు. అనంతరం పనులకు సంబంధించి అధికారులకు పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణ మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డిజియం సివిల్ రవికుమార్, డిజియం సర్వే బాలాజీ నాయుడు, అధికారులు ధనుంజయ రెడ్డి, సంపత్ నాయక్, మధుబాబు, చెన్నయ్య, మహేష్, పవన్ కుమార్, సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్లకు పెండింగ్ వేతనాలివ్వాలి

### మినీ నుంచి మెయిన్ అంగన్ వాడీలైన వారి పేర్లను ట్రెజరీలో అప్డేట్ చేయాలి

### హెల్పర్లను నియమించాలి: సీఐటీయూ

**టేకులపల్లి, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్రంలో మినీ నుంచి మెయిన్ అంగన్ వాడీ కేంద్రాలుగా మారిన సెంటర్లలో పనిచేస్తున్న 4000 మంది టీచర్లకు ఐదు నెలల పెండింగ్ వేతనాలివ్వాలని తెలంగాణ అంగన్ వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈకార్యక్రమంలో సీఐటీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,టేకులపల్లి అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి కొండపల్లి శకుంతల లు పాల్గొని మాట్లాడుతూ వారి పేర్లను ట్రెజరీలో అప్డేట్ చేయాలని కోరింది.వారికి హెల్పర్లను నియమించాలనీ, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ ఆఫీస్ ముందు ధర్నా చేసి సిడిపిఓ మంగతార వినతి పత్రం అందజేశారు. రాష్ట్రప్రభుత్వం స్పందించి వెంటనే సమస్య పరిష్కారం చేయకపోతే ఈ సమస్యపై పెద్దఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరికచేసింది. అంగన్వాడీ టీచర్స్ ను 2024 జనవరి 1 నుండి మెయిన్ అంగనవాడి టీచర్లుగా గుర్తిస్తూ రాష్ట్రప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది దీంతో 4000 మంది అంగన్వాడీ టీచర్లు ఇప్పటికైనా మా బతుకులు బాగుపడ్డాయి అనుకునేటటువంటి ఆనందంలో ఉన్నారు. వెట్టి చాకిరి నుండి విముక్తి అయ్యామని పెరిగిన వేతనం వార్త ఆర్థికంగా కుటుంబాలకు ఎంతో తోడ్పడుతుందని సంతోషపడ్డారుని వారు ఆరోపించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల వీరికి నిరాశ మిగిలింది వారు తెలిపారు.మార్చి, ఏప్రిల్, మే జూన్, జూలై, ఆగస్టు ఐదు నెలల వేతనాలు పాత పద్ధతిలో సగం వేతనాలే చెల్లించాలి.ఈ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు ఐసిడిఎస్ అధికారులకు మంత్రి కి వినతి పత్రాలు ఇచ్చిన నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఎందుకు ఈ సమస్య పరిష్కారం కావడం లేదు కావడం లేదని అధికారులను అడిగితే ఆర్థిక శాఖ ట్రెజరీలో 4,000 మందిని




మెయిన్ టీచర్లుగా గుర్తించినట్టు అప్డేట్ కాలేదని అధికారులు చెబుతున్నారు దీంతో ఈ నాలుగు వేల మంది అంగన్వాడీ టీచర్లు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని మెయిన్ టీచర్లుగా గుర్తించిందా లేక మోసం చేసిందా అనే అనుమానాలు వీరికి రేకెత్తుతున్నాయి నిజంగా మెయిన్ టీచర్లుగా గుర్తిస్తే పూర్తి వేతనం ఇవ్వాలి ట్రెజరీలో అప్డేట్ చేయాలి ఈ సమస్యలు రాకుండా చూడాల్సినటువంటి బాధ్యత రాష్ట్రప్రభుత్వం మీద ఉంది వీరికి వెంటనే ఆయాలను కూడా నియమించాల్సినటువంటి అవసరం ఉంది కానీ రాష్ట్ర ప్రభుత్వం వీళ్లను మభ్యపెడుతూ మోసగిస్తున్నటువంటి పరిస్థితి కనబడుతుంది కావున సిఐటియూ ఆధ్వర్యంలో తక్షణమే వీరికి పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని వెంటనే అంగన్వాడీ ఆయాలను వీళ్లకు నియమించాలని సిఐటియుగా ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం జరిగుద్దని ప్రతి ప్రాజెక్టు అధికారులు రాష్ట్రప్రభుత్వానికి ఇక్కడున్న తీవ్రమైన ఇబ్బందులను తెలియపరచాలని లేనిపక్షంలో ఆందోళనకు పూనుకుంటే జరిగే ఎటువంటి పరిణామాలకు ప్రభుత్వం అధికారులు,ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఈ. అనసూర్య,శ్రావణి ,జయ శ్రీ ,కోటమ్మ,వెంకట్ నర్సమ్మ, రాంబాయి,సరిత,అరుణ కుమారి, సరిత,సత్యవతి,లీలావతి, అన్నపూర్ణ,రాణి,సుభద్ర,సుజాత, సుశీల,జై చిత్ర తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి సమస్యలు పరిష్కరించండి

### ఎమ్మెల్సీని కోరిన పూనెం ప్రదీప్

**భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి**

భద్రాచలం నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు భద్రాచలం నియోజకవర్గ తెలంగాణ జన సమితి కోఆర్డినేటర్ లు పూనెం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు గుప్తా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాదులోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో ఎమ్మెల్సీ కోదండ రామ్ ను టి జెఎస్ పార్టీ రాష్ట్రమాజీ ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్సీ తో మాట్లాడుతూ ముఖ్యంగా భద్రాచలం నియోజకవర్గంలోని చర్లలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ఏజెన్సీలోని గిరిజన యువతకు నాణ్యమైన విద్య అందుతుందని, అంతేకాకుండా వారికి ఆర్థిక భారం కూడా తగ్గుతుందని తెలిపారు. చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపినట్లయితే భద్రాచలం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీకి వివరించారు. అదేవిధంగా భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో టాయిలెట్లను, వాకింగ్ ట్రాక్ , లైటింగ్, వాల్ హైట్ పెంచే విధంగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ క్రీడా మైదానంలో ఎన్నో గిరిజన క్రీడా పోటీలు నిర్వహిస్తుంటారని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థినీలు టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతినిత్యం కొన్ని



వందల మంది వాకింగ్ చేస్తుంటారని వారు కూడా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. చర్ల మండలంలోని గుత్తి కోయలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా రెండేళ్లుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఎంతోమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ విషయాలపై స్పందించిన ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలను వివరించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు




**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న వాల్మీకి జయంతి వేడుకల్లో భాగంగా గురువారం ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏరియా జియం జాన్ ఆనంద్ వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జియం మాట్లాడుతూ ఎందరో మహానీయులు జన్మించిన పుణ్యభూమి మన భారత భూమి అన్నారు. ఈ తరం వారు అలాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ఎంతో అవసరమని, తద్వారా మనం కూడా స్ఫూర్తిని పొంది వారి మార్గంలో నడవడం, మనం అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతామని పేర్కొన్నారు. హిందువుగా జన్మించిన ప్రతి ఒక్కరూ అనుసరించవలసి న ఆదర్శ కావ్యం రామాయమని, అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి నాడు జయంతి వేడుకలు జరుపుకొనున్నట్లు తెలిపారు. వాల్మీకి జీవితం లోకానికే ఆదర్శమని, సంస్కృత భాషలో ఆదికవి, శ్రీరాముని చరితను రసరమ్యంగా లిఖించి రామాయణాన్ని మనకు అందించిన మహర్షి వాల్మీకి అని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమన్ని పండుగగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, డిజియం సర్వే బాలాజీ నాయుడు గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి లచ్చిరం, ప్రాతినిధ్య సంఘ పిట్ కార్యదర్శి యాదగిరి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వాల్మీకి చరిత్ర అందరికీ ఆదర్శం - సత్యనారాయణ



**కొత్తగూడెం, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి:** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏఆర్ డిఎస్పీ మాట్లాడుతూ..ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అధ్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అతనిని స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు.. మహా పురుషులవుతారు.. అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కొత్తగూడెం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి :** దేవీ నవరాత్రులు ముగింపు సందర్భంగా గురువారం కొత్తగూడెం ఏరియా ఎస్ అండ్ పిసి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ పాల్గొన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఆయా సంఘాలు నేతలు, ప్రజా ప్రతినిధులు, సెక్యూరిటీ సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.



## అంగవైకల్యం,అనాధ పిల్లలకు ఆశ్రమంలో సకల సౌకర్యాలు కల్పించాలి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని తల్లిదండ్రులకు దూరమై అనాధగా బతుకుతున్న చిన్నపిల్లలకు అంగవైకల్యం ఉన్న చెవిటి మూగవారు ఉన్నా వారికి భద్రాచలం లోని అనాధ పిల్లల ఆశ్రమంలో చేర్పించి వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. గురువారం నాడు భద్రాచలంలోని అనాధ పిల్లల శిశు గృహం ఆశ్రమాన్ని ఆయన సందర్శించారు. శ్రమంలోని పరిసరాలను పిల్లలకు అందుతున్న ఏర్పాట్ల గురించి సంబంధిత డీ డబ్ల్యూఓని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అనాధ పిల్లలను పెంచి



పోషించడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అనాధ ఆశ్రమంలో చేరే పిల్లలకు వారు అనాధలం అన్న ఆలోచన వారి మనసులో రాకుండా ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది వారికి ప్రేమాను రాగాలు చూపించాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎక్కడైనా రోడ్లమీద తిరుగుతున్న అనాధ పిల్లలను గుర్తించి సంబంధిత అధి కారులు తప్పనిసరిగా అనాధ పిల్లల ఆశ్రమంలో చేర్పించాలని అన్నారు. అనాధాశ్రమంలో చేర్పించినంత మాత్రాన వారి బాధ్యత తీరలేదని వారికి ఇక్కడ అన్ని సౌకర్యాలు అందు తున్నది లేనిది అప్పుడప్పుడు గమని స్తూ ఉండాలని అన్నారు. అనంతరం పిల్లలతో సరదాగా మాటా మంచి మాట్లాడి అనాధలం అనే భావన మీ మనసులో రావద్దని మీకు కావల సింది ఇక్కడ సిబ్బందిని అడిగి తీసుకో వాలని శ్రద్ధగా చదువుకొని ప్రయోజ కులు కావాలని అన్నారు. ఆర్డీవో కార్యాలయం పక్కనే ఉన్నందున సం బంధిత ఆర్డీవో వారానికి రెండు మూ డు సార్లు అయినా అనాధ పిల్లల ఆశ్ర మాన్ని సందర్శించి పిల్లలకు అందు తున్న సౌకర్యాల గురించి సిబ్బందికి సూచనలు ఇస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు,డీసీపీవో హరి కుమా రి, డి డబ్ల్యు ఓ స్వప్న కుమారి లేనిన, ఆర్ ఐ నరసింహారావు పాల్గొన్నారు.

## అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో సిబ్బందికి శిక్షణ



**భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:**

తెలంగాణ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఇన్ఫ్లాటేబుల్ బోట్, రిమోట్ కంట్రోల్ లైఫ్ గార్డుపై అగ్నిమాపక సిబ్బందికి భద్రాచలం ఫైర్ స్టేషన్ వద్ద ముంబైకి చెందిన శ్రీలలితకంపెనీ ప్రతినిధులు, ఫైర్ అధికారులతో కలిసి గురువారం శిక్షణా తరగతులు నిర్వహించారు. గోదావరి నదిలో ప్రాక్టికల్స్ నిర్వహించి అవగాహన కల్పించారు. లలిత కంపెనీ నుంచి వచ్చిన మనోజ్, ఉమేష్, ఐఆర్బీ, వోబీఎం, లైఫ్ గార్డులను ఎలా ఉపయోగించాలో తెలిపి గోదావరి నదిలో పరీక్షించి సిబ్బందితో డెమో చేయించారు. భవిష్యత్లో వరదలు వచ్చినప్పుడు ప్రమాదవశాత్తు ఎవరైనా చిక్కుకున్న వ్యక్తులను కాపాడేలా అగ్నిమాపక శాఖ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ జిల్లాల నుంచి హాజరైన 35 మందికి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం.క్రాంతికుమార్, భద్రాచలం స్టేషన్ అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, ఇల్లెందు స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నవీన్, నాలుగు జిల్లాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి హక్కుల గొంతుక కొమురం భీమ్



**ఇల్లందు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:**

ఆదివాసి హక్కుల గొంతుక కొమురం భీమ్ అని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి. ప్రభాకర్ రావు అన్నారు. గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీమ్ 84వ వర్ధంతి వేడుకలను చరిత్ర శాఖ అసిస్టెంట్ ప్రో. జి. శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నిజాం రాజ్యంలో ఆదివాసీల ఆత్మ అభిమానం కోసం, ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి భవిష్యత్తు తరాలకు దారి చూపే క్రమంలో గోండు, గిరిజన, గూడెలను ఏకం చేసి నిజాం సైన్యం చేతిలో జరిగిన పోరాటంలో వీరమరణం పొందిన కొమరం భీమ్ ఆశయాలు నేటి ఆదివాసీల హక్కులకు గొంతుక మారాయని కొమరం భీమ్ త్యాగాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. హైదరాబాద్ రాజ్యంలో నిజాం అనుచరుల ఆగడాలను తట్టుకోలేక తాను నివసించే ప్రాంతాలను ఏకం చేసి ఆదివాసీల గూడాలలో మా గూడెంలో మా రాజ్యం అనే నినాదంతో జల్, జంగిల్, జమీన్ కోసం నిజాంతో తలపడి మరణించిన కొమరం భీమ్ నేటికి ఆదివాసీలకు ఆరాధ్య దైవంగా నిలిచారని కొనియాడారు. కొమరం భీమ్ ఆశయాలు, సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రో. జి శేఖర్, డా. బి. శ్రీదేవి, డా. బి. నాగేశ్వరావు, డా. వెంకటేశ్వరరావు, బి సరిత, ఎస్. ఈశ్వర్, పి. శ్రీకాంత్, టి. యువ కుమార్, పి. లక్ష్మణ్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టీ కార్పొరేషన్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను కలిసిన సేవాలాల్ నాయకులు



**పాల్వంచ, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కార్పొరేషన్, ట్రై కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను గురువారం సేవాలాల్ రాష్ట్రవిద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నగేష్, సేవాలాల్ రైతు సేన జిల్లా అధ్యక్షుడు భద్రు నాయక్ కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో 2020 నుండి 2022 వరకు దరఖాస్తు చేసుకున్న ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీని మంజూరు చేయాలని ట్రైకార్ చైర్మన్ కు వినతి పత్రం అందచేశారు. చైర్మన్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు

## ఘనంగా వాల్మీకి జయంతి



**టేకులపల్లి, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:**

మండలంలోని బోడు గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూల రామాయణ రచయిత మహా గాయత్రి వర ప్రసాదితుడు సర్వ ప్రజానీకానికి మార్గదర్శకుడు మహర్షి వాల్మీకి,రామాయణ సృష్టికర్త ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా అక్టోబర్ 17న వాల్మీకి కులస్తులు వ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయ కుల పెద్దలు క్యాగర్ల శ్రీను, మురికి సత్యం, మీనుగు సురేష్, మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొమరం భీమ్ వర్ధంతి



**బూర్గంపాడు, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి**

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గురువారం మన్యం వీరుడు కొమరం భీమ్ 84వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ కొమరం భీమ్ ఆశయాలను, త్యాగాలను, పోరాటాలను జీవిత చరిత్రను ఆదర్శప్రాయంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపివో సునీల్ కుమార్, పర్యవేక్షకులు బి రవీంద్రబాబు, సీనియర్ సహాయకులు జి రఘు కుమార్, టైపిస్ట్ మాధవి, ఉపాధి హామీ పథకం సిబ్బంది, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలు పరదర్శకంగా జరగాలి.. సిపిఎం

**జూలూరుపాడు , అక్టోబర్ 17, ప్రజా జ్యోతి**

రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపికల్లో పరదర్శకంగా ఎంపికలు చేయాలనీ సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లమల్ల చందర్ రావు అన్నారు. గురువారం జూలూరుపాడు మండలం గుండేపూడి గ్రామ శాఖ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ రావు మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా గ్రామంలో అర్హులైన వారిని ఎంపిక చేయాలనీ దీనిలో అధికార పార్టీ ల జోక్యం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన సూచనల ద్వారా ఏడుగురు సభ్యుల కమిటీని, అన్నివర్గల ప్రజలతో కమిటీ ఏర్పాటు చేయడం ద్వారానే అసలైన నిరుపేదలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. దీనిని గ్రామ అభివృధి కమిటీలు గా చేయాలె తప్ప రాజకీయ కమిటీగా ఏర్పాటుచేకూడదని ఇలా చేస్తే అర్హులకు కాకుండా అధికార పార్టీ నాయకుల వారికే ఇందిరమ్మ ఇళ్లు దక్కే అవకాశం ఉంటుందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమలు గ్రామసభలా ద్వారా కాకుండా తమ అనుకూల మైన వారి కార్యకర్తలకు మాత్రమే ఎంపిక చేయడం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు, దళిత బంధు, బీసీ, మైనారిటీ బందు లు రాజకీయ జోక్యం వల్ల అవినీతి, అక్రమలు భారీ స్థాయిలో జరిగిందికాబట్టి అర్హులకు కాకుండా brs కార్యకర్తల బంధు గా మారిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసారు. అందుకనే గత ప్రభుత్వాన్ని ప్రజల తగిన బుద్ది చెప్పారన్నారు. అదే మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ సంక్షేమ పథకాలు అమలులో అధికార పార్టీ నాయకులకు అవకాశం లేకుండా గ్రామ సభలు నిర్వహించి




అర్హులను గుర్తించాలని, అన్యాయం అక్రమాలకు తావు లేకుండా అర్హులను గుర్తించాలన్నారు. ఇప్పటికే మండలవ్యాప్తంగా గ్రామ కమిటీలో ఎవ్వరికి అవకాశం ఉండదని మేము చెప్పిందే అధికారులు చేస్తారని అధికార కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారని, ఇదే జరిగితే ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమం చెప్పాడుతామని హెచ్చరించారు. ఈ సమావేశం లో మండల కమిటీ సభ్యులు భానోత్ మధు గడిదేశీ కనకరత్నం, శాఖ కార్యదర్శి ఇల్లంగి సీతారాములు, సభ్యులు ఇస్లావత్ భద్రు జమ్మి యస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గ్రామసభ

**భద్రాచలం, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:**

భద్రాచలం గ్రామపంచాయతీ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులకు భూసేకరణ నిమిత్తం గ్రామసభ నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి చేరుకుమల్లి శ్రీనివాసరావు ఓ ప్రకటన విడుదల చేసారు ,ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ,ప్రత్యేక అధికారి బి రాహుల్ అధ్యక్షతన గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 12 గంటలకు జరిగే గ్రామసభకు అధికారులు ,ప్రజాప్రతినిధులు ,పట్టణ పెద్దలు ,ప్రజలు సకాలంలో పాల్గొనగలరని అన్నారు.

# పెద్దమ్మగుడిలో వైభవంగా "చండీహోమం"







**పాల్వంచ, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు "చండీహోమం" గురువారం దేవస్థాన ఆవరణలో గల యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సవ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొని వచ్చి మండపారాధన, గణపతి పూజలు జరిపి అనంతరం చండీహోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 14 మంది దంపతులు పాల్గొన్నారు. చండీహోమం అనంతరం అర్చకులు, వేదపండితులు చండీహోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం అందచేశారు. అనంతరం చండీహోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్నప్రసాద వితరణ గావించారు.– పెద్దమ్మ తల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన పాల్వంచ మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పములతో వైభవంగా సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించారు.

# దివ్యాంగుడికి అభయాహస్తం మీకోసం మేమున్నాం

**చర్ల, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** చర్ల మండల కేంద్రంలో విజయ కాలానికి చెందిన దివ్యాంగుడు షేక్ రఫీ , ఇద్దరు ఆడపిల్లలు, కర్రసాయం ఉంటేనే నడిచేపరిస్థితి . ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని, పిల్లలను చదివించుకుంటున్న షేక్ రఫీ రెండు నెలల క్రితం ఆటో తోలుతూ యాక్సిడెంట్ కు గురి కావడంతో ఆటో రిపేర్ కి డబ్బులు లేక, కుటుంబ పోషణకి ఇబ్బంది పడుతూ ఇంటి ఖర్చులు కూడా నోచుకోని పరిస్థితి ఉన్న ఈ పేద కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన మీకోసం మేమున్నాం కమిటీ సభ్యులు. ఫండ్ రైజింగ్ పోస్ట్ పెట్టి సేకరించిన 16,500/ – నగదును సంస్థ కార్యవర్గ సభ్యులు దొడ్డి తాతారావు మాస్టర్ చేతులమీదుగా అందజేశారు. సమస్త చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా ముందుకు వచ్చి పేదవాడిని ఆదుకోవాల్సిందిగా తెలిపారు. దివ్యాంగున్ని ఆదుకోవడంలో ముందుకు వచ్చిన దాతలకు



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భుహ్యావరపు ప్రతాప్, రవి, ఆర్ఎస్ బ్యాటరీ సంపత్, దొడ్డి రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమసేవలు అందించారు

## జూనియర్ సివిల్ జడ్జి దంపతులను ఘనంగా సన్మానించిన దమ్మపేట బార్ అసోసియేషన్



**అశ్వారావుపేట, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** దమ్మపేట కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న జడ్జి బత్తుల రామారావు పదోన్నతి పై కొత్తగూడెం సీనియర్ కోర్టుకు సీనియర్ సివిల్ జడ్జి గా వెళుతున్న క్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మారం సతీష్ కుమార్, గొంది మురళీమోహన్, సభ్యులు జడ్జి రామారావు దంపతులను ఘనంగా సన్మానించారు. దమ్మపేట కోర్టులో జడ్జి రామారావు ఉత్తమ సేవలు అందించారని పదోన్నతి పై సీనియర్ కోర్టుకు వెళ్లడం చాలా సంతోషంగా ఉందని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. తన పదవీకాలంలో తనకు సహకరించిన న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి పోలీసు వారికి ఇంచార్జ్ రామారావు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఉడతనేని శ్రీనివాసరావు, శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్ర, సంజయ్ ,ఉదయ్, భవాని కృష్ణ యాదవ్, సంధ్యారాణి, అరుణకుమారి, పలువురు న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# 40 క్వింటాల్ల రేషన్ బియ్యం పట్టివేత




**పాల్వంచ, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** ఖమ్మం నుండి బూర్గంపాడు మండలం లక్ష్మిపురంకు తరలిస్తున 40కింటాల్ల రేషన్ బియ్యంను గురువారం పాల్వంచ రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఖమ్మం నుండి బొలెరో (TS29T1765) మహేంద్ర వాహనంలో రేషన్ బియ్యం తరలుతున్నవైనాన్ని పెట్రోలింగ్ సిబ్బంది గుర్తించింది. సోములగూడెం క్రాస్ రోడ్ వీరు నాయక్ తండ వద్ద పోలీసులు తనిఖీ చేపట్టారు. పరిశీలించగా 80 సంచులలో నిండి ఉన్న రేషన్ బియ్యం గా తేలింది. ఖమ్మం జిల్లా ఆగ్రహారంకు చెందిన మొగిలి అశోక్ బియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. బూర్గంపాడు మండలం లక్ష్మీపురం కు చెందిన సతీష్ రైస్ మిల్లు కు తరలుతున్నట్లు తెలిపారు. పట్టుకున్న బియ్యం విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని గ్రామీణ పోలీసులు తెలిపారు. చింతకాని మండలం ప్రొద్దుటూరుకు చెందిన బోలేరో డ్రైవర్ దుగ్గిరాల హరీష్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ రాములు, సిబ్బంది తేజావత్ నాగేశ్వరరావు, ప్రసాద్ రావులున్నారు.

# ఇందిరమ్మ కొందరికే అమ్మ..?

## ప్రజాపాలన అంటే అర్థాన్నే మార్చేశారు

## ఇష్టరీతిగా ఇందిరమ్మ కమిటీలు..

## నిరుపేదలకు ఇల్లు వచ్చే పరిస్థితి లేదు...

## సోమిని శివశంకర ప్రసాద్, నాయకపోడు జిల్లా అధ్యక్షులు



**అశ్వారావుపేట, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి:** నిరుపేదలకు ఉండడానికి గూడు అందించాల్సిన ఇందిరమ్మ కమిటీలను అధికార పార్టీ నాయకులు కొం దరు ఇష్టరీతిన ఏర్పాటు చేసుకుంటున్నారని, ఇందిరమ్మని కొందరికే అమ్మగా మార్చారని, ప్రజాపాలన అంటే అర్థాన్ని మార్చేస్తున్నారని నాయకపోడు జిల్లా అధ్యక్షుడు సోమిని శివశంకర ప్రసాద్ మండిపడ్డారు. గురువా రం పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశారని గ్రామసభలు లేకుండా కమిటీలు ఎలా ఆమోదిస్తారన్నారు. ప్రజా పాలన అంటూ ప్రజలను వారి అభిప్రాయాలను గౌరవించడం లేదని కమిటీలన్నీ అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వేసుకుంటుంటే పేద ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులకే తెలియకుండా కమిటీలు ఏర్పాటు చేయటం వీరికే చెల్లిందన్నారు. కమిటీల్లో ఎక్కడ ఆదివాసీలను తీసుకోకుండా వారిని విస్మరించారని, ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా కమిటీ ద్వారా ఇందిరమ్మ కమిటీలు వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచే వచ్చే పథకాలు కోసం ఆదివాసిలకు న్యాయం జరిగేవరకు నాయకపోడు సంఘం తరపున పోరాడుతూనే ఉంటామన్నారు.

# వాహనాల తనిఖీలో గుట్కా ప్యాకెట్లు స్వాధీనం



**ఆళ్ళపల్లి, అక్టోబర్17, ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలో మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా ముమ్మరంగా వాహనాల తనిఖీలను చేస్తుండగా గురువారం ఓ వ్యక్తి సకినాల సురేష్ ద్విచక్ర వాహనంపై అంబర్లు, గుట్కా, కైనీలు అమ్ముకొని వస్తుండగా మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలను చేస్తు, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా, పరిశీలించి తనిఖీలు నిర్వహిస్తుండగా సకినాల సురేష్ అనే వ్యక్తి వహనం పై ఉన్న బ్యాగులో 12,000 రూపాయల విలువ గలిగిన అంబర్లు, గుట్కాలు ఉన్నట్లు గుర్తించి, అతన్ని స్టేషన్ వద్దకు తీసుకెళ్లి స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రతీష్ తెలిపారు. ఈ వాహనాల తనిఖీల్లో ఏఎస్ఐ వెంకటరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ ముత్తమాల శ్రీనివాసరావు, ఉపేందర్, యాండ్రాదీ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కొమరం భీమ్ ఆశయమే లక్ష్యంగా పనిచేయాలి

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ సోడి చలపతి ఎక్స్ సర్పంచ్

**చర్ల, అక్టోబర్ 17, ప్రజాజ్యోతి** కొమరం భీం ఆశయమే లక్ష్యంగా ఆదివాసి యువత పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లాఎస్టీ సెల్ వైస్ చైర్మన్ సోడి చలపతి అన్నారు. కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా చర్ల మండలం పులిగుండాల గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. కొమరం భీమ్ చిత్రపటానికి మాజీ సర్పంచ్ తో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ.. కొమరం భీమ్ ఆశయా సాధన కోసం ఆదివాసి యువత పనిచేయాలని పిలుపునిచ్చారు. జల్, జంగిల్ ,జమీన్ అనే నినాదంతో కొమరం భీం పోరాటం సాగించారని తెలిపారు. ఆదివాసి బిడ్డలు ,యువత కొమరం భీమ్ నినాదాన్ని ఆదర్శం గా తీసుకొని స్వయం పాలన కొరకు పోరాటాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ నాగరాజు, బాలు, గంగరాజు, రాంబాబు, కృష్ణ, రామ్మూర్తి తదితరు పాల్గొన్నారు.